క్లుప్తంగా

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

గోపాల్‌పేట: విద్యార్థులకు ఎటువంటి సమస్యలు రానీయకుండా మెనూ పాటిస్తూ వార్డెన్, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని మాజీ వైఎస్ ఎంపీపీ శేఖర్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలపై వాకబు చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ బీసీ హాస్టల్‌కు భవనం లేకపోవడంతో కిరాయికి ఓ ప్రైవేటు భవనంలో కొనసాగిస్తున్నారని, విద్యార్థులు చలికి తాళలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హాస్టల్‌కు సొంత భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలి



ఆత్మకూర్: క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాలకే పరిమితం కాకుండా రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలని మండల విద్యాధికారి కొండాపురం బాలరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి అన్నారు. గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి అండర్–14 వాలీబాల్ పోటీలకు ఎంపికైన కావ్య, బిందుమాధవి, అమృత, సహస్ర ను సత్కరించారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ సంతోష, కోచ్ ఖాదర్ ను అభినందించారు. ఈనెల 16న మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా నుంచి ఆత్మకూర్‌కు చెందిన నలుగురు విద్యార్థినులు పాల్గొంటారన్నారు.

కొత్తకోట రూరల్: మండలంలోని అమడబాకుల జెడ్పీహెచ్ఎస్‌లో 9వ తరగతి చదువుతున్న వినీత ఇటీవల జిల్లాస్థాయిలో నిర్వహించిన అండర్–14 బాలికల వాలీబాల్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు సురేష్‌బాబు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కొండ రమేష్, ఆకుల వెంకటయ్య, లక్ష్మీదేవి, రాధిక, మానస, ఉమ, ధనుంజయ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

రాజకీయంగా లబ్ధి పొందేందుకే..

వనపర్తి రూరల్: రైతుల సంక్షేమమే తమ ఏకైక లక్ష్యం అని వనపర్తి మార్కెట్ చైర్మన్ బి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని చిట్యాల శివారులోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఆయన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ నాయకులు ఎప్పుడైనా ప్రభుత్వపరంగా వేరుశనగ పంటను కొనుగోలు చేసినట్లు చూపించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల సమస్యలు పట్టించుకోకుండా.. కేవలం రైతుబంధు పేరుతో కాలయాపన చేస్తూ రైతులను ఇవ్వాల్సిన సబ్సిడీలను ఎత్తివేసిన విషయం గుర్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు శాంతన్న, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ్‌ల అభ్యున్నతికి కృషి



వనపర్తి రూరల్: జైగౌడ్ ఉద్యమ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా పెబ్బేరు మండలంలోని సూగూరుకు చెందిన కాటమోని రాజశేఖర్‌గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం హైదరాబాద్‌లో జరిగిన జైగౌడ్ ఉద్యమ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు వట్టికూటి రామరావుగౌడ్, రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణగౌడ్ పాల్గొని ఆయనకు జిల్లా అధ్యక్షుడిగా నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర కమిటికి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ అధ్యక్షుడు కమట వెంకటస్వామిగౌడ్, వెంకటన్నగౌడ్, విక్రం గౌడ్, బాల్‌రాజుగౌడ్, బస్వరాజుగౌడ్, మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంవీఐ వాసుదేవరావు



వీపనగండ్లలో..

నేటి బాలలే రేపటి భవిష్యత్

సాక్షి, నెట్‌వర్క్: బాలలే రేపటి దేశ భవిష్యత్ అని, వారిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, పలువురు వక్తలు అన్నారు. గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ యుగేందర్, శేఖర్, మండల విద్యాధికారులు జయశంకర్, జయరాములు, ఎస్ఐలు హరిప్రసాద్‌రెడ్డి, రాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రె స్వామి, ప్రధానోపాధ్యాయులు గంగాధర్, నరేష్, జీహెచ్ఎం సేక్యానాయక్, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు,



చింతకుంట ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఆత్మకూర్‌లో..



అప్పారెడ్డిపల్లిలో..



మామిడిమాడలో..

సర్వేకు సంపూర్ణంగా సహకరించాలి



పెద్దమందడిలో సర్వే తీరును పరిశీలిస్తున్న తహసీల్దార్ సరస్వతి



చిన్నంబావి మండలంలోని బెక్కెంలో..



పాన్‌గల్ మండలం మాందాపూర్‌లో..

కొత్తకోట రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నాలుగు రోజులుగా పెద్దమందడి మండలంలోని 22గ్రామాల్లో కొనసాగుతుంది. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన బ్లాక్‌లో సర్వే చేస్తుండగా.. గురువారం స్థానిక తహసీల్దార్ సరస్వతి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సర్వేకు వచ్చిన అధికారులకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని, సర్వేలో ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దిలీప్‌రెడ్డి, ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్: మండలంలోని గ్రామాల్లో పర్యటించిన మండల ప్రత్యేకాధికారి బీరం సుబ్బారెడ్డి, తహసీల్దార్ చాంద్‌పాష, ఎంపీడీఓ సుజాత, ఎంపీఓ శ్రీరాంరెడ్డి సర్వేను పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు.

పాన్‌గల్: మండలంలోని 28 జీపీల్లో 1,095 ఇళ్ల నుంచి ఎన్యుమరేటర్లు గురువారం వివరాలను సేకరించినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని మాందాపూర్‌లో సర్వే వివరాలను డిప్యూటీ తహసీల్దార్ అశోక్‌నాయుడు పరిశీలించారు.

చిన్నంబావి: మండలంలోని బెక్కెం, వెలగొండ, మియాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వే వివరాలను ఎంపీడీఓ రమణరావు పరిశీలించారు. ఈసందర్భంగా ఎదురవుతున్న సమస్యలను సర్వే ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు.

బాలల సంరక్షణపై దృష్టి సారించాలి

కొత్తకోట రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలల సంరక్షణపై దృష్టి పెట్టాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం, భారత మొదటి ప్రధాని పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని గ్రంథాలయంలో సిబ్బంది, పట్టణవాసులు, స్థానిక చిన్నారులతో కలిసి ఆయన నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది తాజోద్దీన్, సంద వెంకటేష్, కృష్ణంరాజు, రేవతి, మైమూద్, బాలరాజు, అభిమ్ ఉన్నారు.



నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

విత్తన పత్తి రైతులను ఆదుకోవాలి



తుమ్మలచెరువు శివారులో పత్తి పంటను పరిశీలిస్తున్న రంజిత్‌కుమార్

గట్టు: విత్తన పత్తి రైతుల దోపిడిని అరికట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం తుమ్మలచెరువు గ్రామంలోని రైతు బోయ గోవిందు పత్తి పొలాన్ని రంజిత్‌కుమార్ పరిశీలించారు. దశాబ్దాలుగా సీడ్ పత్తిని సాగు చేస్తున్న రైతులు మాత్రం అప్పులపాలు అవుతుంటే, కంపెనీలకు రైతులకు మధ్యవర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు మాత్రం రూ.కోట్లు గడిస్తున్నారని ఆరోపించారు. శాంపిల్స్ తీసిన తర్వాత పాస్ అయితేనే మిగతా విత్తనాలను తీసుకెళ్తే వారని, ప్రస్తుతం విత్తన పత్తిని మొత్తం తీసుకెళ్లి ఫెయిల్ కాకున్న అయినట్లుగా చెబుతూ రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పెట్టుబడులు పెరుగుతున్నా, విత్తన ప్యాకెట్ల ధరలను పెంచడం లేదని అసహనం వ్యక్తం చేశారు. రైతులు దోపిడికి గురవుతున్న విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే రైతులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్ యయాదవ్, ప్రేమ్‌రాజ్, అంజి, నర్సింహులు, జంగిలప్ప, గోవిందు, ఉలిగప్ప, పరమేష్, నరేష్, దానప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



కొత్తకోట రూరల్: మండలంలోని పామాపురం గ్రామానికి చెందిన మండ్ల వేణు(34) ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని 2వ వార్డు చెందిన యువకులు కాలనీలో తిరిగి రూ.20,800 పోగు చేసి నగదును మృతుడి భార్య మానికకు అందజేశారు. కాలనీలో ఎవరు చనిపోయిన కాలనీ ప్రజలు అందరు కలిసి తమకు తోచిన సాయాన్ని అందజేస్తారని తెలిపారు.

సెల్‌ఫోన్ల వినియోగం తగ్గించాలి



గోపాల్‌పేట: జ్ఞాపకశక్తిని పెంచుకొని చదివింది గుర్తుంచుకోవాలంటే విద్యార్థులు సెల్‌ఫోన్లకు వీలైనంత దూరంగా ఉండాలని డాక్టర్ భూపేశ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన బాలల దినోత్సవం, రాబోయే వార్షిక పరీక్షలను ఉద్దేశించి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెంచుకోవడంపై పలు సూచనలు చేశారు. అనంతరం వారికి క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో నాగవరం బలరాం, జనజ్వాల, పాఠశాల హెచ్ఎం రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతంగా చదవాలి

మదనాపురం: విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలని మార్కెట్ యార్డు చెర్మన్ పల్లెపాగ ప్రశాంత్ కోరారు. శుక్రవారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కేజీబీవీ బాలికల ఉన్నత పాఠశాల, బాలల సంరక్షణ సమితి విభాగం ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసన్నకుమారి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పరమేశ్వర్, ఎంఈఓ మహమ్మద్ షేక్‌ఫరూక్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



పాన్‌గల్: మండలంలోని గోప్లాపూర్ గ్రామానికి చెందిన ఆకునమోని వెంకటయ్య రూ.7 వేలు, బూసి మొగులమ్మకు రూ.9,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురభి పుల్లారావు అందజేశారు. చెక్కులు మంజూరు చేయించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు, కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దశరథం, బాలకృష్ణ, లక్ష్మీనారాయణ, బాల్‌రాం, నరేష్, బంగారయ్య, వెంకటేష్‌గౌడు, జహీర్‌చోటు, కృష్ణ, రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

మల్దకల్: షుగర్, బీపీ ఉన్న రోగులకు వైద్యసిబ్బంది మెరుగైన వైద్యసేవలు అందించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్ వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం మల్దకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. అన్ని గ్రామాల్లో గుర్తించిన షుగర్ వ్యాధిగ్రస్తులకు సరైన వైద్యం అందించాలన్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి రోజు క్రమం తప్పకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరిగే విధంగా గర్భిణులకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలు పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ స్వరూపరాణి, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీధర్, వెంకటస్వామి, ఏఎన్‌ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

‘దళితులు సంఘటితమై పోరాడాలి’



వనపర్తిలో సభ్యత్వాలు అందజేస్తున్న నాయకులు

వనపర్తి రూరల్: దేశంలో మనుగడ కోసం దళితులు సంఘటితమై పోరాడాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జిల్లా అధ్యక్షుడు రవీందర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన డీహెచ్‌పీఎస్ సభ్యత్వ నమోదును ప్రారంభించి, పలువురికి సభ్యత్వాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యవసాయ రంగ ఉత్పత్తిలో దళితుల శ్రమ అధికంగా ఉన్నా.. సంపదలో వారికి రావాల్సిన న్యాయమైన వాటా అందట్లేదని వాపోయారు. అందుకే దేశంలో దళితులకు ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కుల రక్షణ, సామాజిక న్యాయం కల్పించాలని కోరారు. కులవివక్ష, కుల నిర్మూలన కోసం చర్యలు చేపట్టి, ఎస్సీ సబ్‌ప్లాన్ దేశమంతా అమలు చేయాలన్నారు. ఎస్సీల అభివృద్ధికి కేటాయించిన నిధులను దారి మళ్లించకుండా వారి అభ్యున్నతికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం (ఏఐడీఆర్ఎం) రెండో జాతీయ మహాసభలు జనవరి 5, 6, 7 తేదీల్లో హైదరాబాద్‌లోని మోక్షగుండ విశ్వేశ్వరయ్య భవన్‌లో జరుగుతాయని, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో చిన్న కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను న్యాస్ పరీక్షకు సిద్ధం చేయాలి



న్యాస్ స్టడీ మెటీరియల్‌తో ఎంఈఓ, ఉపాధ్యాయ బృందం

పాన్‌గల్: డిసెంబర్ 4న జరిగే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ఎగ్జామ్ (న్యాస్)కు విద్యార్థులను సిద్ధం చేయాలని ఎంఈఓ శ్రీనివాసులు ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండలంలోని కేతేపల్లి, తెల్లరాళ్లపల్లి, తెల్లరాళ్లపల్లితండా, చిక్కేపల్లి, శాగాపూర్, పాన్‌గల్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మానిటరింగ్ టీంతో కలిసి ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు, విద్యార్థుల సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం నాణ్యతగా అందించాలని ఆదేశించారు. బాలల దినోత్సవం సందర్భంగా మాజీ ప్రధానమంత్రి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేతేపల్లి ఉన్నత పాఠశాలల్లో న్యాస్ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను ఉపాధ్యాయులకు అందించారు. పాఠశాల పూర్వ హెచ్ఎం శంకరయ్య విద్యార్థులకు స్కేల్, పెన్, పెన్సిల్ కిట్లను అందించారు.

‘మధుమేహం’ నివారణకు చర్యలు



పాన్‌గల్ పీహెచ్‌సీలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ, వైద్య సిబ్బంది

పాన్‌గల్: మధుమేహ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకుంటే ఆ వ్యాధిని నియంత్రించొచ్చని ఎంపీడీఓ గోవింద్‌రావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా వ్యాధి నియంత్రణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధుమేహం (షుగర్) వ్యాధి పుట్టిన పిల్లల నుంచి పెద్దల వరకు వ్యాపిస్తుందన్నారు. తరచుగా మూత్ర విసర్జన, అధిక దాహం, విపరీతమైన ఆకలి, బరువు తగ్గడం, అలసట, అస్పష్టమైన దృష్టి, తరచుగా వచ్చే అంటువ్యాధులు, గాయాలు, తిమ్మిరి వంటి లక్షణాలు ఉన్న వారు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని తగు జాగ్రత్తలు పాటిస్తే రోగం నయమవుతుందన్నారు. సమావేశంలో ఎంపీఓ రఘురాములు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మదనాపురం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోపన్‌పేట్ సబ్ సెంటర్ పరిధిలో 30ఏళ్లు దాటిన అందరికీ జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు మధుమేహ(షుగర్) పరీక్షలు గురువారం నిర్వహించారు. తరచుగా మూత్ర విసర్జన, అధిక దాహం, విపరీతమైన ఆకలి, బరువు తగ్గడం, అలసట, అస్పష్టమైన దృష్టి, తిమ్మిరి, ఊబకాయం వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తప్పకుండా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని హెల్త్ అసిస్టెంట్ అలివేలు కోరారు. షుగర్ వ్యాధి సోకిన వారు ఇడ్లి, దోష, అన్నం వంటి ఆహార పదార్థాలకు దూరంగా ఉండి వేరుశెనగ పప్పు, ఎండు ఖర్జూరాలు, జామకాయ, బొప్పాయి, కర్బుజపండ్లు, కొర్రలు, అరికలు, సామల అన్నం అధికంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామమాజీ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్,బషీర్, రామచందర్, ఆశ కార్యకర్తలు రేష్మ బేగం, నీలమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



గోపన్‌పేటలో..

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ : నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అయిజ మండలాలనికి చెందిన 276, ఇటిక్యాల మండలానికి చెందిన 24 మంది, ఎర్రవల్లి మండలాలకు చెందిన 19 మంది మొత్తం 319 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల విలువ రూ.3.19 కోట్లు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా అయిజ, ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాలకు చెందిన 56 మందికి సీఎం సహాయ నిధి ద్వారా చెక్కులు మంజూరైనట్లు పేర్కొన్నారు.

తపాలా సేవలను వినియోగించుకోవాలి

పెద్దకొత్తపల్లి: తపాలా సేవలను వినియోగించుకోవాలని నాగర్‌కర్నూల్ తపాలా శాఖ అధికారి సృజననాయక్ అన్నారు. గురువారం జొన్నలబొగుడలో తపాలాశాఖలో అమలవుతున్న పొదుపు పథకాలపై సిబ్బంది ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్‌సమ్మాన్ నిధి, గ్యాస్ సబ్సిడీ, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకం డబ్బులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తపాలాశాఖ ఖాతాలో జమ చేస్తున్నారని వివరించారు. ప్రతి ఒక్కరు తపాలాబీమాను చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో తపాలాశాఖ సిబ్బంది జగన్‌గౌడ్, శేఖర్, కురుమయ్య, గోపాల్‌రావు, సమత, శౌంధర్‌యాదవ్, రఘునాయక్, వెంకటస్వామి, హెచ్ఎం రాములు నాయక్ పాల్గొన్నారు.

చారిత్రక విషయాలపై అవగాహన



చంద్రగఢ్ కోట వద్ద డిగ్రీ కళాశాల విద్యార్థులతో అధ్యాపకులు

ఆత్మకూర్: విద్యార్థులు చదువుతో పాటు చారిత్రాత్మక విషయాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపాల్ అన్నారు. గురువారం కమిషనరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు యువ టూరిజం, తెలంగాణ దర్శిణిలో భాగంగా ఒకరోజు విజ్ఞానయాత్ర సందర్భంగా విద్యార్థులు అమరచింత మండలంలోని చంద్రగఢ్ కోటను సందర్శించారు. ఈసందర్భంగా చంద్రఘఢ్ కోట విశిష్టతను అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు ఎండీ షకీల్ అహ్మద్, చక్రపాణిరెడ్డి, లత, రవికుమార్, అంజలన్న, బాలరాజు, గిరిధర్, విద్యార్థులు పాల్గొన్నారు.